క్లుప్తంగా

మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో జయ విద్యార్థుల ప్రతిభ


ఎంపికైన విద్యార్థులు

కోదాడరూరల్ : జాతీయ స్థాయిలో ఏఎంటీఐ చెన్నై వారు నిర్వహించిన మ్యాథ్స్ ఒలింపియాడ్ పరీక్షలో పట్టణంలోని జయ పాఠశాలకు చెందిన 21 మంది విద్యార్థులు పలు విభాగాల్లో ఫస్ట్ లెవల్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి సెకండ్ లెవల్‌కు అర్హత సాధించినట్లు కరస్పాండెంట్ జయవేణుగోపాల్ తెలిపారు. బుధవారం పాఠశాలలో వారిని అభినందించారు. డైరెక్టర్లు జ్యోతి, పద్మ హెచ్‌ఎం వేణు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి డాక్టరేట్


బంటు మల్లేష్

మఠంపల్లి : మండలంలోని బీల్యానాయక్‌తండాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా (తెలుగు సబ్జెక్ట్) పనిచేస్తున్న పెన్‌పహాడ్ మండలం నారాయణగూడెంకు చెందిన బంటు మల్లేష్‌కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ఉస్మానియా యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ రమాదేవి పర్యవేక్షణలో సంస్కృతం విభాగంలో 'తెలుగు మహాకావ్యాలు – సంస్కృత అనువాదం ఒక పరిశీలన' అనే అంశంపై పరిశోధన జరిపి అందించినందుకు యూనివర్సిటీ బుధవారం డాక్టరేట్ ప్రకటించినట్లు మల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా మల్లేష్‌ను పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

మునగాల : మండలంలోని ఎస్‌ఎంపేట గ్రామానికి చెందిన దాసోజు మణికంఠ భార్య సాయిప్రియ ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతిచెందింది. బుధవారం బీఆర్‌ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ నాయకుడు కన్మతరెడ్డి శశిధర్‌రెడ్డి గ్రామానికి చేరుకొని సాయిప్రియ కుటుంబాన్ని పరామర్శించి రూ. పదివేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కందిబండ సత్యనారాయణ, కోల ఉపేందర్‌రావు, కోట అలీ, మాతంగి వెంకన్న, శశిధర్‌రెడ్డి యువసేన సభ్యులు కోట వెంకన్న, రాయి రవి పాల్గొన్నారు.

నడిగూడెం ఇన్‌చార్జ్ ఏఓగా పిచ్చయ్య



నడిగూడెం : మండల ఇన్‌చార్జ్ వ్యవసాయ అధికారిగా నడిగూడెం సీనియర్ ఏఈఓగా విధులు నిర్వహిస్తున్న ఎస్.పిచ్చయ్యను నియమిస్తూ బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఇక్కడ మండల వ్యవసాయ అధికారిగా పని చేస్తున్న రాయపు దేవప్రసాద్ అనారోగ్యం కారణంతో సెలవు పెట్టారు. దీంతో మునగాల మండల వ్యవసాయ అధికారి బుంగా రాజు పరిధిలో నడిగూడెం ఏఓగా పిచ్చయ్యను నియమించారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

హుజూర్‌నగర్ : మండలంలోని కరక్కాయలగూడెంలో గల ఉన్నత పాఠశాల ఆవరణలో చేపట్టిన అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులకు బుధవారం డీసీసీబీ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు. రూ.12 లక్షలతో భవనం నిర్మిస్తున్నట్లు పీఆర్‌ఏఈ మౌనిక తెలిపారు. ఎంపీడీఓ లావణ్య, పీఎస్ గిరిజ, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దొంగరి సత్యనారాయణ, మాజీ ఎంపీపీ నిర్మల, నాయకులు వెంకటేశ్వర్లు, ఎ ప్రభాకర్, సైదయ్య, వీరబాబు, భిక్షమయ్య, రఫీ, రవి, శ్రీను, నాగాచారి తదితరులు పాల్గొన్నారు.

యూరియాను అధిక ధరకు విక్రయిస్తే చర్యలు

నడిగూడెం : యూరియాను ఎమ్మార్పీ కన్నా ఎక్కువ ధరకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని కోదాడ వ్యవసాయ సహాయ సంచాలకులు పి.ప్రశాంతి హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని పలు ఎరువుల షాపులను ఆమె తనిఖీ చేశారు. స్థానిక సహకార సంఘం కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎరువుల డీలర్లు యూరియా కృత్రిమ కొరత సృష్టించవద్దన్నారు. కోదాడ డివిజన్‌కు 16,432 మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించగా 12,110 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేశామని, మిగతా 4,332 మెట్రిక్ టన్నులు కూడా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఎస్‌ఐ గండమళ్ల అజయ్‌కుమార్, ఇంచార్జి వ్యవసాయాధికారి పిచ్చయ్య, సహకార సంఘం చైర్మన్ కొల్లు రామారావు ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం

కోదాడరూరల్ : పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాధుల నుంచి దూరంగా ఉండాలని ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్ సూచించారు. బుధవారం కోదాడ మండలంలోని చిమిర్యాల గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామంలోని వీధుల వెంట పిచ్చిమొక్కలను సిబ్బంది తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పాండురంగన్న, కార్యదర్శి వీరబాబు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో బుధవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేశారు. తెలంగాణ అమరవీరులను స్మరించుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, పజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

– సాక్షినెట్‌వర్క్


నేరేడుచర్ల : తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న తహసీల్దార్ సైదులు, సిబ్బంది


కోదాడ రూరల్ : కోదాడ మున్సిపాలిటీ కార్యాలయంలో..


మునగాల : తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ సరిత


హుజూర్‌నగర్ : జాతీయ జెండా ఎగురవేసి గౌరవ వందనం చేస్తున్న ఆర్డీఓ శ్రీనివాసులు, అధికారులు, సిబ్బంది


నడిగూడెం : తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ రామకృష్ణారెడ్డి


మోతె : తహసీల్దార్ కార్యాలయంలో..


హుజూర్‌నగర్ : జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న తహసీల్దార్ నాగార్జునరెడ్డి, సిబ్బంది


పాలకవీడు : తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ కమలాకర్


గరిడేపల్లి : జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ కవిత


చిలుకూరు : మండల పరిషత్ కార్యాలయంలో..


కోదాడ రూరల్ : ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ ఇసాక్‌హుస్సేన్

సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే వారసులు

మఠంపల్లి : తెలంగాణ సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే వారసులని సీపీఎం సీనియర్ నాయకుడు శాగంరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్ అన్నారు. బుధవారం మండలంలోని చౌటపల్లిలో దివంగత సాయుధ పోరాట యోధుడు ఇరిగెల లింగారెడ్డి స్మారకస్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎర్రజెండా ఎగురవేశారు. సీపీఎం మండల నాయకులు ఇరిగెల వెంకటరెడ్డి, కర్పూరపు వెంకటరెడ్డి, సత్యం, సీతక్క, సావిత్ర, మేరీరాజు, వెంకటరెడ్డి, నాగిరెడ్డి, లక్ష్మమ్మ, వినోద్‌తదితరులు పాల్గొన్నారు.


మఠంపల్లి : లింగారెడ్డి స్మారకస్థూపం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

అమరవీరుల ఆశయాలు సాధించాలి

మునగాల : సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల ఆశయాలు సాధించాలని సీపీఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని జగన్నాథపురంలో నిర్వహించిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల్లో ఆయన మాట్లాడారు. సాయుధ పోరాటంలో మునగాల పరగణాలో తొలి అమరుడు సీమ గుర్వయ్య అని తెలిపారు. మండల కమిటీ సభ్యుడు వీరబోయిన వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, షేక్ సైదా, బచ్చలకూరి స్వరాజ్యం, జూలకంటి విజయలక్ష్మి, బెల్లంకొండ సత్యనారాయణ, చందా చంద్రయ్య, వి.బ్రహ్మం, దైద సైదులు, షేక్ ఖాదర్, వెంకన్న పాల్గొన్నారు.

జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడలు ప్రారంభం

మోతె : మండలంలోని నామవరంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ క్రీడలు ప్రారంభమయ్యాయి. గ్రామానికి చెందిన కీసర సత్యనారాయణరెడ్డి, కీసర వినీత్‌రెడ్డి జ్ఞాపకార్థం కీసర విజయపాల్‌రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన క్రీడలను తహసీల్దార్ ఎం.వెంకన్న.. దాతతో కలిసి ప్రారంభించారు. ఈ క్రీడల్లో గెలుపొందిన అండర్ –14, 17 బాలబాలికలు ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయిలో జరిగే క్రీడల్లో పాల్గొనుటకు అవకాశం ఉంటుందని పీడీ ఎం.కోటేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆంజనేయులు, ఎంఈఓ కె.గోపాల్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు బీఎల్‌ఎస్ చారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీలు

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 19న నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ వెంకటరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్– 14, 17 బాలబాలికలకు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు

మునగాల : మండల కేంద్రంలోని శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో బుధవారం విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలను ఆలయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు ముత్యాల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు ఇనుగుర్తి వీరాచారి, పురోహితుడు బాణాల సాయిశర్మ ఆధ్వర్యంలో హోమం, పూజలు జరిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ కోశాధికారి ముత్యాల కృష్ణమాచారి, సభ్యులు తడకమళ్ల శ్రీనివాసాచారి, నాగార్జునపు బ్రహ్మాచారి, వెంకటేశ్వర్లు, శివ, ఓంకారం పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో..

గరిడేపల్లి : మండల కేంద్రంలోని శ్రీ గోవిందమాంబ సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో భగవాన్ శ్రీవిశ్వకర్మ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ హోమం, గాయత్రి పూజ నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణులు, భక్తులు పాల్గొన్నారు.


గరిడేపల్లి : పూజలో పాల్గొన్న భక్తులు

వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో హోమం

చిలుకూరు : చిలుకూరు గ్రామ పరిధిలోని వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహం ఆవరణలో బుధవారం శ్రీవిరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు, హోమం జరిపారు. అనంతరం అన్నదానం చేశారు. మఠాధిపతులు పమ్మి బ్రహ్మయాచారి, కల్లూరి పరిపూర్ణచారి, విశ్వ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేంద్రచారి, సాయి అయ్యగారు, రామాచారి, పమ్మి ఉపేంద్రచా రి, పోతులురాచారి, నాగబ్రహ్మచారి, వేణుమాధవ్, భక్తులు పాల్గొన్నారు.

నూనె గింజల పంటల సాగుతో అధిక ఆదాయం

మోతె : నూనె గింజల పంటలు సాగు చేస్తే అధిక ఆదాయం పొందవచ్చని గడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్త ఎ.కిరణ్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని రావిపహాడ్‌లో శ్రీఅరవింద కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్ సీడ్స్ పథకంలో భాగంగా వేరుశనగ సాగును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు జిగురు అట్టాలు, వేప నూనె, సోలార్ దీపపు ఎరలను పంపిణీ చేశారు. అనంతరం వేరుశనగలో చీడపీడల యాజమాన్యంపై సస్యరక్షణ శాస్త్రవేత్త డి.ఆదర్శ్ వివరించారు. ఈ కార్యక్రమంలో యంగ్ ప్రొఫెషనల్ జి.సంతోష్, రైతులు పి.మల్లారావు, నాగేష్, వెంకన్న, పాపిరెడ్డి, గుర్వయ్య, రైతులు పాల్గొన్నారు.


వేరుశనగ పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

ఐసీడీఎస్ సిబ్బంది సమావేశం

మునగాల : సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 16వరకు నిర్వహించే పోషణ మాసోత్సవాన్ని జయప్రదం చేయాలని ఐసీడీఎస్ సీడీపీఓ పారిజాతం కోరారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మునగాల, నడిగూడెం మండల కేంద్రాలకు చెందిన ఐసీడీఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, సూపర్‌వైజర్లు సరిత, శ్రీలత, రజని, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

హుజూర్‌నగర్ : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జిల్లా సంఘచాలక్ అంకతి అప్పయ్య, బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్‌గౌడ్ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో నాయకులు పొనుగుపాటి వెంకటేశ్వరరావు, గుండా గోపి, హరీష్, రవి, మురళి, పి.శ్రీనివాసరావు, కె.వెంకటేశ్వర్లు, నితిన్, వీరయ్య, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

రజాకార్లకు ఎదురొడ్డి నిలిచిన గడ్డ పొనుగోడు

గరిడేపల్లి : రజాకార్ల ఆకృత్యాలకు ఎదురొడ్డి నిలిచి వారిని తరిమికొట్టిన చరిత్ర పొనుగోడు గడ్డదని సేవా పక్వాడ్ మండల ఇంచార్జి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలోని పొనుగోడులో తెలంగాణ సాయుధ పోరాట యోధులు దాసరి లింగన్న, బిల్లా సైదయ్య, మట్టయ్య, ఆవుల సీతారామయ్య, వెంకటరాజు, వీరారెడ్డి, వెంకటరెడ్డి, అప్పిరెడ్డి, కృష్ణారెడ్డి స్మారక స్థూపాలకు బీజేపీ మండల అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లుతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జెనిగల శ్రీనివాస్, తాళ్ల నరేష్, నాగసైదులు, కాంపాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ విమోచన దినోత్సవం

మునగాల : మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పార్టీ మండల అధ్యక్షుడు మైలార్‌శెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయజెండాను ఎగురవేశారు. పార్టీ జిల్లా నాయకులు జనార్దన్‌రావు, కృష్ణప్రసాద్, మండల నాయకులు శ్రీనివాసరెడ్డి, గోవిందాచారి, వినోద్, పనస రమేష్, వీరబాబు, శృతి, రెడ్డిపల్లి సైదులు, మండవ చినసైదులు, దాసరి రమేష్, దొంగరి సత్యం, లక్ష్మయ్య, సురేష్, మల్లికార్జున్‌రెడ్డి పాల్గొన్నారు.


మునగాల : బీజేపీ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండా ఎగురవేస్తున్న నాయకులు


హుజూర్‌నగర్ : జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ నాయకులు

భూసమస్యలు పరిష్కరించాలి

నడిగూడెం : భూసమస్యలు పరిష్కరించాలని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ సూచించారు. బుధవారం నడిగూడెం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందికి నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. విధుల్లో చేరిన జీపీఓలు గ్రామాల వివరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ బూసిరెడ్డి రామకృష్ణారెడ్డి, జీపీఓలు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

జూదరుల అరెస్ట్

కోదాడరూరల్: కోదాడ మండలం గుడిబండ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఐదుగురిని బుధవారం పోలీసులు పట్టుకున్నారు. మరో నలుగురు పరారయ్యారు. ఎస్‌ఐ సీహెచ్. వేణుగోపాల్‌రెడ్డి తెలిపిన వివరాలు.. గుడిబండ గ్రామ శివారులోని గుట్ట వద్ద కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని పక్కా సమాచారం అందడంతో దాడులు నిర్వహించినట్లు తెలిపారు. కోదాడ పట్టణానికి చెందిన అల్వాల రామకృష్ణ, గుడిబండకు చెందిన షేక్ సత్తార్, అంబటి శ్రీనివాస్, తొగర్రాయికి చెందిన అమరబోయిన ఉపేందర్, పగిడిమర్రి మదన్‌మోహన్ పేకాట ఆడుతూ పట్టుబడినట్లు పేర్కొన్నారు. పోలీసులను చూసి అర్జున్, గోపయ్య, శివ, రవి పరారయ్యారన్నారు. పట్టుబడిన వారి నుంచి రూ.37,310 నగదు, నాలుగు సెల్‌ఫోన్లు, నాలుగు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకొని, మొత్తం తొమ్మిది మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఈఎస్‌ఐ సౌకర్యం కల్పించాలి

హుజూర్‌నగర్ : మార్కెట్ హమాలీ కార్మికులకు ఈఎస్‌ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ అన్నారు. ఈమేరకు బుధవారం హుజూర్‌నగర్‌లో హమాలీలతో కలిసి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ దేశముఖ్ రాధికకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు బెల్లంకొండ రామ్మూర్తి, పి.గోపి, సీహెచ్.వెంకన్న, డి.అంజయ్య, బి.సైదులు, వీరబాబు, కోటేశ్వరరావు, నాగేష్, సైదులు, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

సభ కరపత్రం ఆవిష్కరణ

కోదాడరూరల్ : హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌లో ఈ నెల 19న నిర్వహించబోయే లంబాడీల ఆత్మగౌరవ సభకు లంబాడీలు వేలాదిగా తరలిరావాలని ఎల్‌హెచ్‌పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి భూక్యా కోట్యానాయక్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని కేఆర్‌ఆర్ కళాశాల వద్ద సభ కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. నాయకులు బర్మావత్ రాజునాయక్, రవినాయక్, నందలాల్ నాయక్, రాజునాయక్, సైదానాయక్ ఉన్నారు.

మహిళల ఆరోగ్య పరిరక్షణకు దోహదం

హుజూర్‌నగర్ : మహిళల ఆరోగ్య పరిరక్షణకు స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం దోహదపడుతుందని సీహెచ్‌ఓ పద్మ, ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ చందన్ అన్నారు. స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా బుధవారం పట్టణంలోని గోవిందపురంలో గల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది నూర్జహాన్ బేగం, ఇందిరాల రామకృష్ణ, విజయశ్రీ, స్వరూప, ఆశ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

గరిడేపల్లి : ఆరోగ్య మహిళా– శక్తివంతమైన కుటుంబం కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని గరిడేపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి వి.నరేష్ అన్నారు. బుధవారం మండలంలోని కాల్వపల్లిలో గల సబ్ సెంటర్‌లో మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ సాయికుమార్, ఏఎన్‌ఎంలు కవిత, అరుణ తదితరులు పాల్గొన్నారు.


గరిడేపల్లి : వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి నరేష్

కేజీబీవీలో వైద్యశిబిరం

మేళ్లచెరువు : చింతలపాలెం మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు బుధవారం స్వస్థ్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రక్తపరీక్షలు నిర్వహించారు. రక్తహీనత నివారణకు ఐరన్, పోలిక్ యాసిడ్ మాత్రలు అందించారు. డాక్టర్ నాగేందర్, మంగ, పాఠశాల ప్రత్యేకాధికారి ప్రసన్న, ఆది శంకర్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మిట్స్‌లో క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్

చిలుకూరు : మండలంలోని మిట్స్ ఫార్మసీ కాలేజీలో బుధవారం దివిస్ ఫార్మా లాబోరేటరీస్ సహకారంతో ఫార్మసీ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. విద్యార్థులకు రాత పరీక్ష, ఇంటర్వ్యూ నిర్వహించి ఉద్యోగాలకు ఎంపిక చేశారు. వివిధ కాలేజీల నుంచి 280 మంది విద్యార్థులు పాల్గొనగా 72 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ మధిర ప్రీతీరెడ్డి, ప్రిన్సిపాల్ చిర్రా కేశవరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి, ఫార్మసీ ప్రిన్సిపాల్ బద్రం రాజు రాము, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ నభి, కంపెనీ ప్రతినిధులు హరికృష్ణ, రామకృష్ణ, నవీన్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

నేరేడుచర్ల : ప్రతిఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని హుజూర్‌నగర్ సీఐ చరమంద రాజు అన్నారు. బుధవారం నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో నిర్వహించిన పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చట్టాల అమలు, జైలు శిక్షలు, వ్యక్తుల సత్ప్రవర్తన తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజలందరూ ఐక్యంగా ఉండాలన్నారు. నేరేడుచర్ల ఎస్‌ఐ రవీందర్‌నాయక్ మాట్లాడుతూ.. గ్రామాలు శాంతియుతంగా ఉంటేనే మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపై వివరించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నేతలు, తదితరులు పాల్గొన్నారు.

ఫొటో ఎక్స్‌పోను విజయవంతం చేయాలి

చిలుకూరు : హైదరాబాద్‌లోని నార్సింగ్‌లో ఈ నెల 19, 20, 21 తేదీల్లో తెలంగాణ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి ఫొటో ఎక్స్‌పోకు జిల్లా ఫొటో అండ్ వీడియో గ్రాఫర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు కోరారు. బుధవారం చిలుకూరులో ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ అధ్యక్షులు లక్ష్మణ్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీత పాపారావు, పొందూరి నాగరాజు, మాతంగి పవనకుమార్, తిరుమలరావు, శేషు, శ్రీను, వీరబాబు, రాంబాబు పాల్గొన్నారు.

బూరుగడ్డలో ఫల పుష్పార్చన


పూజలో పాల్గొన్న భక్తులు

హుజూర్‌నగర్ : మండలంలోని బూరుగడ్డలో గల శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దివ్యక్షేత్రంలో బుధవారం బహుళ ఏకాదశిని పురస్కరించుకొని సహస్ర నామ ఫల పుష్పార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. నీరాజన మంత్రపుష్పం, తీర్థ ప్రదాల వినియోగం గావించారు. పూజారులు, ధర్మకర్తల మండలి, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు వెలిగిన సెంట్రల్ లైట్లు


జాన్‌పహాడ్ రోడ్డులో వెలుగుతున్న సెంట్రల్ లైటింగ్

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని జాన్‌పహాడ్ రోడ్డులో సెంట్రల్ లైట్లను ఎట్టకేలకు మున్సిపల్ అధికారులు వెలిగించారు. విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి 10 నెలలు అవుతున్నప్పటికీ వెలిగించడంలో జాప్యం జరిగింది. బుధవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో భాగంగా సెంట్రల్ లైటింగ్‌ను వెలిగించారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎస్‌టీయూ మండల కార్యవర్గం ఎన్నిక


ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శి, ట్రెజరర్

హుజూర్‌నగర్ : పట్టణంలోని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్‌టీయూ) భవనంలో బుధవారం ఆ సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌టీయూ మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కర్నె వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా చేపూరి నరసింహారావు, ఆర్థిక కార్యదర్శిగా జక్కుల జయరాం, జిల్లా కౌన్సిలర్లుగా అత్తి వెంకటేశ్వర్లు, షేక్ మాభాష, పాలూరు అంజయ్య, కేవీ సత్యనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి ఆర్.శ్రీనివాసరావు ప్రకటించారు. మరో 20 మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు. సంఘ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.